Reg. No. 1118.

Founder K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor . S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 23-6-42 * No. 84

315394

యుద్ధనిర్వహణమునకు సమిష్టిప్రయత్నం

రూజువెల్టు చర్చిలు సంభాషణల ఉద్దేశం

ఫార్వర్డుబ్లాక్

అక్రమసంఘ మని ప్రభుత్వ ప్రకటన

ప్రధాన కార్యదర్శి అరెస్టు

పోలీసువారు కార్యాలయములను సోదాచేయుట

ఢిల్లీ, జూన్ 22.—

దేశరక్షణచట్టములో 27 వ నిబంధనను ఇండియా దొరతనమువారిప్పుడు కొత్తగా చేర్చారు. దాని ప్రకారము ఇండియాలవున్న అఖిలభారత ఫార్వర్డుబ్లాకు సంఘము ఇతర ఫార్వర్డుబ్లాకు సంఘములన్నీ అక్రమ సంఘములే అని ఇండియా దొరతనమువారు ప్రకటించారు. ఈకొత్త వుత్తరవునూ ఈ ప్రకటననూ ఇండియా దొరతనమువారు నేడు సాయంకాలము ఢిల్లీలో ప్రకటించారు. ఈ ప్రకటనలో యీలాగువున్నది.

ప్రభుత్వపు టుత్తరువు

"ఇండియాలో అఖిలభారతఫార్వర్డుబ్లాక అనే పేరుగల సంఘమునకు యిప్పుడు కార్యనిర్వాహకులుగా వున్న వ్యక్తులకు బ్రిటనవారితో యిప్పుడు యుద్ధము చేస్తూవున్న దేశాలలోని ప్రభుత్వ సంఘముల సభ్యులతో సంబంధం వున్నది. భారతదేశమును ప్రజలను కాపాడుట, దేశములో సక్రమపద్ధతిని నెలకొల్పుట, యుద్ధమును శీఘ్రముగా జరుపుట మొదలైనవానలు ఇండియాలో సరిగా జరుగకుండేలాను చేయుటకు శత్రుదేశాల ప్రభుత్వ సంఘాలవారు భారత ఫార్వర్డుబ్లాకు సంఘమును వుపయోగిస్తారు."అని ఇండియా దొరతనమువారికి నిర్ధారణగా తెలిసింది.

సోదాలు అరెస్టులు

కలకత్తా, జూన్ 22 —

ఈ క్రొత్తనిబంధన ప్రకారము పోలీసువారు నేడు వుదయమున కలకత్తాలో పహీరాలోను రద్దుచేయబడిన బెంగాలు రాష్ట్రీయకాంగ్రెసు కార్యాలయమును, బెంగాలు రాష్ట్రీయ ఫార్వర్డుబ్లాకుకార్యాలయమును, యూనుసీసు కార్యాలయమును, ఫార్వర్డుబ్లాకుతో సంబంధముగల రాష్ట్రీయ విద్యార్థి ఫెడరేషను కార్యాలయమును, పాతి బెంగాలు ఫార్వర్డుబ్లాకుకు కాంగ్రెసుకు చేరిన చాలా జిల్లాకాంగ్రెసు సంఘముల కార్యాలయములను, యీ సంఘములు నాయకులయిళ్లను సోదాచేశారు ఉన్నతోద్యోగులచే స్వయముగా ప్రశ్నించబడుటకు చాలామందిని స్పెషలుపోలీసు బ్రాంచి ప్రధానకార్యాలయమునకు తీసుకొనివెళ్లారు రాష్ట్రీయ ఫార్వర్డుబ్లాకుకార్యాలయములో వున్న వస్తువులనన్నిటిని పోలీసువారు పరిచుకున్నారు. వారు ఆ యింటికి తాళము వేసి సీలుచేశారు నేడు సోదాచేయబడిన అన్నికార్యాలయముల యిళ్లకు కూడా తాళములను వేసి సీళ్లుచేశారు.

బొంబాయిలో కార్యదర్శి అరెసు

అఖిల భారతి ఫార్వర్డుబ్లాకు కార్యదర్శి మైచ్. వి కామతుగారు బొంబాయిలో వున్నారు నేడువుదయమున బొంబాయిలో పోలీసువారు కామతుగారిని అరెస్టుచేశారు

కార్యాలయమునకు సీళ్లు వేయుట

నేడురాత్రి లక్నోలో పోలీసువారు అఖిలభారతఫార్వర్డుబ్లాకుకార్యాలయమును కూడా పూర్తిగా సోదాచేశారు తరువాతి అయింటికి తాళము వేసి సీలుచేశారు.

కొత్తనిబంధన

ఇప్పుడు కొత్తగా చేయబడిన 27-ఏ దేశరక్షణ నిబంధనలో యీలాగు వున్నది.

1. ఈ నిబంధనకిందకు వచ్చే యేసంఘమునకున్నూ యెవరూ కార్యనిర్వాహకులను వారికి సహాయకులుగాను కూడా వుండగూడదు. 2. ఇటువంటి సంఘసభ్యుల సమావేశమును యెవరూ జరుపగూడదు. జపిన వారికి సహాయము చెయ్యగూడదు. ఈలాటి సభలకు యెవరూ వెళ్లగూడదు. 3. అటువంటి సభలను గురించి నోటీసులను అడ్వర్టయిజ్మెంటులను ఎవరూ ప్రకటించగూడదు. 4 ఇటువంటి సంఘములకు తోడ్పడవలెనని ప్రజల నెవరూ కోరగూడదు 5 ఇటువంటి సంఘములలో యెవరికీ యేవిధమైన సంబంధమూకూడా వుండగూడదు.

ఈ కొత్త నిబంధనలోని మరతులను వుల్లంఘించిన ప్రతివ్యక్తికి యేడేళ్ళకుమించిన ఖైదుగాని, జుర్మానాగాని రెండూ కూడా గాని విధించబడవలెను.

దేశములో ఏదోవకసంఘము శత్రువుల లాభముకొరకు పనిచేస్తూ వున్నట్టు దొరతనమువారికి నిర్ధారణగా తెలిసినా ఆ సంఘముమీద చర్యజరుపుటకు ఇండియా దొరతనమువారి కధికారములేదు ఈ అధికారము వారికి లభించుటకే యిప్పుడీ కొత్తనిబంధన చేయబడెను బ్రిటనుదేశములోకూడా యిటువంటి నిబంధన వున్నది.

యుద్ధనావలోని ఫిరంగి

ఒక బ్రిటను యుద్ధనావలో ఫిరంగిని ప్రేల్చ సిద్ధముగ నున్న నావికుడు

ఈజిప్టు సిరియాలపై ఏకకాలమున దండయాత్ర?

క్రీటునుండి విమానములపై జర్మను సేనలు పంపబడవచ్చును

జర్మను సైనికాధికారవర్గపు నిగూఢవ్యూహము

టోబ్రూకు పతనానంతర యుద్ధక్రమం గూర్చి ఊహలు

లండను, జూన్ 22.—

ఈజిప్టు పూర్తియైన తరువాత సిరియా మొదలగు సమీప ప్రాచ్యదేశములపై దాడి వెడలుటకు బదులు, క్రీటునుండి జర్మనుసేనలు సరాసరి డొడికనీసు సైప్రెసుల మీదుగా విమానములపై పోయి సిరియా పాలెస్టైనులలో దిగవచ్చునని ప్రముఖులు తలచుచున్నట్లు అన్నాలిస్టు వ్రాసెను.

లిబియానుండి జర్మనుసేన గరిబాల్దుదాటి ఈజిప్టులో హెల్ఫాయా ప్రదేశములోని బ్రిటిషు సేనపై ముందునుండి దాడివెళుతుండగా, క్రీటునుండి విమానములపై జర్మను సేన వచ్చి ఈజిప్టులో ఈసేనలవెనుకభాగమున దిగుటకు వీలున్నదని అన్నాలిస్టు వ్రాయుచున్నాడు

లండను, జూన్ 22 —

అన్నాలిస్టు వృత్తాంతములో ఇంకను ఇట్లు కలదు —

"లిబియా-ఈజిప్టు సరిహద్దుదాటి ఈజిప్టులో ప్రవేశించగానే ఉన్న హెల్ఫాయా-సోలం-కాపుజ్జో ప్రదేశములో గొప్ప యుద్ధము తప్పదు క్రీటునుండి జర్మనులు విమానములపై సేనలను కొనివచ్చి దింపవచ్చును కాని ఈజిప్టులో బ్రిటిషు విమానము లధికసంఖ్యగా నున్నవి గనుక ఇట్లు దిగు జర్మను సైనికులలో చాలామందిని హతి మొనరింపగలవు

జర్మనులకు బ్రిటిషువారికన్న ఎక్కువ టాంకు లుండుటవల్ల నే టోబ్రూకును స్వాధీనపరచుకొన గలిగిరి. టోబ్రూకుపై ఆకస్మికముగా జర్మనులు దాడివడులుటవల్ల, బ్రిటిషు ప్రతిఘటనము ఎక్కువగా నుండుటకు అవకాశము లేకపోయెను కనుక అచ్చట జర్మనుటాంకులనష్టము చాలా తక్కువగా నుండియుండును ఈజర్మనుటాంకుబలము యావత్తు ఈజిప్టులో పోరాటమునకు జర్మనులుపయోగింతురు

ఈజిప్టుయుద్ధముతో నిమిత్తము లేకుండ క్రీటునుండి సిరియాపై వేరేదండయాత్ర కొనసాగించు సంకల్పము జర్మను సైనికాధికారవర్గమునకు ప్రియతిముగా నుండు నని తలచుటకు ఆధారములేదు."

టోబ్రూకు ప్రదేశములో కొలది పోరాటము

లండను, జూన్ 22 —

టోబ్రూకు ప్రదేశములో రెండుచోట్ల కొలది పోరాటము సంభవించినట్లు వార్త వచ్చినది. ఇంకను అచ్చట పోరాటము పూర్తిగా ముగియ లేదు.

కాపుజ్జోకు సమీపమున పోరాటము

కాపుజ్జోకు 12 మైళ్ల వాయవ్యమునున్న నిడి అజీజువద్ద కొంత బ్రిటిషుసేనను జర్మను సేనను ఎదిరించినట్లు బ్రిటిషు ప్రకటనలో కలదు బ్రిటిషువారెపడవలనుకొన్న సప్లయిలను తీసికొని టోబ్రూకునుండి సముద్రము మీదుగా నెడలిపోయెను

బ్రిటిషుపక్ష విమానములదాడుల

బ్రిటిషు విమానదళాధికారుల ప్రకటన —

"ఆదివారంనాడు దక్షిణాఫ్రికా విమానములు నిడిఎజీజులో జర్మనుసైనిక మోటారు శకటములపై బాంబులు వర్షించెను.

శనివారం రాత్రి టిమిమీ విమానాశ్రయంపైనను టోబ్రూకు ఈశాన్యమునున్న శత్రుసేనలపైనను దెబ్బతీసెను గజాలా విమానాశ్రయంగూడ దాడికి గురియైనది

శత్రునావల ముంపు

మధ్యధరాసముద్రములో యుద్ధనావలచేత రక్షింపబడుచున్న శత్రువర్తకనావలు రాలో రెండిటికి మంచిదెబ్బలు తగిలినవి.

శత్రుదాడులు

నిడిబరానీ ఘాటకాల మధ్యనున్న ఈజిప్టు కోస్తాపై జర్మను విమానదాడులవల్ల కలిగిన నష్టము గణనీయముకాదు

25 వేలమంది ఖైదీలు

లండను, జూన్ 22.—

టోబ్రూకును గురించి వివరము లింకను లండనులోని బ్రిటిషు ప్రధానాధికారులకు చేరలేదు బ్రిటిషుపక్ష సైనికులు 25 వేల మంది ఇచ్చట ఖైదీలుగా చిక్కినట్లు జర్మను ప్రకటన తెలుపుచున్నది. లండనులో కొంత అతిశయోక్తి యుండవచ్చును

(2 వ పేజి చూడుడు)

పార్లమెంటు సభ్యులలో కలవరము

బ్రిటిషుపత్రికల ఆందోళన

పార్లమెంటులో చర్చజరుగును

లండను, జూను 22 —

బ్రిటిషు పార్లమెంటుసభలో లిబియా యుద్ధతీరునుగురించి ఉపప్రధాని ఆట్లీగారు ప్రకటన గావింతురు కాని చర్చిలుగారు తిరిగివచ్చువరకు ఆవిషయమై చర్చ జరుగదు. అంతవరకు ఆట్లీగారు సభ్యులు ప్రశ్నోత్తరరూపకముగా ఆవిషయమైఏదైన అడిగిన సమాధానము చెప్పవందురు. ఆప్రశ్నల మూలంగానే చాలావరకు సభ్యులభావములు బయటపడగలవు

సభ్యుల తీవ్రభావములు

టోబ్రూకు అపజయము సభ్యులలో చాలా కలవరము కలిగించినది అపజయములను ఏదోవిధముగా సమర్థించుచు ప్రభుత్వివారు మరల ఇప్పుడు ప్రకటనచేసిన, ఆ ప్రకటనవారికి సంతృప్తి కలిగింపదు. క్రొత్తసేనానులను నియమించుటయు, ప్రాంతరకపు యుద్ధపద్ధతులను మాని క్రొత్తరకపు యుద్ధపద్ధతులను అనుసరించుటయు అవసర మని సభ్యులలో పలువురు తలచుచున్నారు లిబియా యుద్ధము సంతృప్తికరముగా నున్నదు చర్చిలుగారు గతసారి ప్రకటించుటయు ఇప్పు డిట్లగుటయు వీరికి కోపకారణమైనది.

బ్రిటిషుపత్రికల విమర్శ

టోబ్రూకు పతనఫలితంగా లిబియానుండి జర్మనుసేనలు ఈజిప్టుపై దండెత్తుట సుకరమైనది టోబ్రూకుపతనమునకు ముఖ్యమైన కారణము అచ్చటి బ్రిటిషుసేనల పొరపాటులనియు అచ్చటి బ్రిటిషుసేనానిని మార్చవలెననియు బ్రిటిషుపత్రికలు ఘాటుగా వ్రాయుచున్నవి. లండనుమైర్సుపత్రిక ఇట్లు వ్రాసినది —

"ఈజిప్టులో జర్మనులు ముందుకురాకుండ అడ్డగించుట మన ప్రస్తుతకర్తవ్యము. అట్లు చేయుట సాధ్యము, అట్లు చేసితీరవలెను అపరమైనచో ఈజిప్టులోని బ్రిటిషువైని కాధికారులను మార్చుటకు వెనుదీయరాదు."

లిబియాలో బ్రిటిషువారు కనబరచిన తెలివితక్కువ వేరెచ్చటను కనబడచు లేదనియు ఇంతిఆశాభంగ మెన్నడు కలుగ లేదనియు హెరాల్డుపత్రిక సంపాదకీయములో వ్రాసెను

ఆస్ట్రేలియా మాజీప్రధాని విమర్శ

సిడ్నీ, జూన్ 22 —

టోబ్రూకు పతనమునుగురించి ఆస్ట్రేలియా మాజీప్రధాని హ్యూగ్సుగారి వ్యాఖ్యానము —

"ఎంతసేపటికిని, యుద్ధములో మిత్రదేశములకు తటస్థించుచున్న కష్టములను కప్పిపుచ్చుటకు మిత్రదేశముల సైనికప్రకటనలు ప్రయత్నించుచున్నవి. మనబలము విపరీతముగా వృద్ధియగుట కవకాశము లున్నవని మనము మాటిమాటికి చెప్పుకొనుచున్నాము కాని నేడు మనము పరిస్థితులను చక్కబెట్టుకొనునిచో రేపెట్లు విజయము సాధించగలము? నేటిపరిస్థితు లెట్లున్నవి? మన గర్వకారణమగు టోబ్రూకు పడిపోయినది లిబియా జర్మనులవశమైనది."

ఈజిప్టుయుద్ధప్రాముఖ్యము

బ్రిస్టలు, జూన్ 22 —

బ్రిటిషుసహాయపార్లమెంటరీకార్యదర్శియగు హెరాల్డు మాక్మిలనుగారు ప్రస్తుత యుద్ధస్థితిని ఇట్లు వివరించిరి —

"ఎప్పటికప్పుడు మనకేవిజయము సమకూరునని అసమితి సంతోషముతో మైమరచనస్వభావము మనకున్నది లిబియా అపజయముతో మనకు కన్నులు తెరిపిడిపడి నిజముబయటపడినది భయంకర యుద్ధమగ్నియగుట మనము స్పష్టముగ గ్రహింపనలిగితిమి గొప్ప కార్యప్రణాళికలతోను మాటలతోను వాగ్దానములతోను మనయుద్ధమును సాధించవలెను ప్రియలోక శక్తిసామర్థ్యములను కనబరచవలెను ఇప్పుడు జరుగుచున్న ఈజిప్టు యుద్ధమును రష్యాయుద్ధమును మన కనుకూలముగా సాగినచో త్వరలోమనము జయముపొందుదు మని చెప్పుకొనగలము"

సైనికనిపుణుల సహాయంతో సంభాషణలు

సంయుక్తమిత్రమండలి రాజ్యాల సైన్యాధిపత్యం గూర్చి ఊహలు

వాషింగ్టను, జూన్ 22.—

ప్రెసిడెంటు రూజువెల్టు, ఆంగ్లప్రధాని చర్చిలుగార్ల సంభాషణలగూర్చి ఈ క్రింది అధికార ప్రకటన గావింపబడినది.

శుక్రవారమునాడు వాషింగ్టనులో ప్రారంభమైన సభలను, సంభాషణలను ప్రెసిడెంటు రూజువెల్టు, ప్రధాని చర్చిలు యింకను సాగించుచున్నారు వీరికి కొప్పసైనిక, నౌకా, విమానశాఖాధికారులు సహాయము చేయుచున్నారు. సాధ్యమైనంతత్వరలో మిత్రమండలివారి శక్తిసామర్థ్యముల నన్నిటిని శత్రువుపై కేంద్రీకరించుటయు, మిత్రమండలివారి యుద్ధప్రయత్నమును అభివృద్ధిచేయుటకిటీవల గైకొనబడిన చర్యలను పునర్విచారించి, అవసరమైనప్పుడీప్రయత్నములను యిరువురు కలసి మరింత దీక్షతో కొనసాగించుటయు, ఈ సంభాషణల యుద్దేశ్యమై యున్నది చర్చలనుగురించి వివరములు తెలుపవీలు లేదు. అందువిషయమై యెవ్వరైనను నిష్ప్రయోజనమగు ప్రకటనలు చేయుచో నవి నేవలము ఊహలపై నాధారపడియుండును.

ఏకాభిప్రాయము

ముందు నిర్వహింపవలసిన కష్టకార్యముల విషయమున నందరికిని ఏకాభిప్రాయము, సమరసభావము యేర్పడియున్నది. ఉత్తర ప్రత్యుత్తరములవలన తేలని అనేక ముఖ్య విషయములను ప్రెసిడెంటు, ప్రధానుల నాలోచించి పరిష్కరింపరి."

సమష్టి ప్రకటనమును జారీచేయుచు ఇది అంతిమప్రకటనగాదు బహుశః చర్చలపై అంతిమనివేదిక యొకటి వెలువడవచ్చును' అని రూజువెల్టు కార్యదర్శి స్టీఫెన్ ఎర్లీగారు పత్రికా ప్రతినిధులతో చెప్పిరి

క్రమముగాను, సంతృప్తికరముగాను జరుగుచున్నవి

రూజువెల్టు కార్యదర్శి స్టీఫెను ఎర్లీగారు నేడు ఈ క్రిందివిధముగా చెప్పిరి —

రూజువెల్టు - చర్చిలు సంభాషణలు రాత్రింబవళ్లు జరుగుచున్నవి. బ్రిటిష్, అమెరికను అధికారులు ఒక్కొక్కప్పు డొందరుకలిసియు, కొన్నివేళల వేరువేరుగాను సమాలోచనలు గావించుచున్నారు కాని ఎల్లప్పుడు వారు తమనాయకుల సలహాప్రకారము పనిచేయుచున్నారు. సైన్య, నౌకా, విమాన విషయములలో గొనుగా తెలిసిన ప్రవీణుల నందరిని చర్చిల్, రూజువెల్టుగారలు చూచుచున్నారు ఈ సభలు క్రమముగాను, సంతృప్తికరముగను జరుగుచున్నవి ప్రకటన వేయుటకు సమయమువచ్చినదని యిరువురు నాయకులు తలచినప్పుడుమట్టి ప్రకటనచేయబడును కాని ప్రకటనచేయదగిన సమయ మింకనురాలేదని ప్రస్తుతము యిరువురు తలచుచున్నారు'

సభలు వైటుహౌసులో జరుగుచున్నవి

రూజువెల్టు చర్చిలు సంభాషణలు వైట్ హౌసులోనే జరుగుచున్నవి "అమెరికా ప్రజల క్షేమమును, అభివృద్ధిని సర్వదా మనమునందుంచుకొని ఈ సమాలోచనలను వైట్ హౌసులో రూజువెల్టుగారు జరుపుచున్నారు- అని నేడు హోగ్గీ హాప్కిన్సుగారు చెప్పిరి.

ఐరోపాలో రెండవరంగము

జనరల్ మాక్ నేటెను సర్వసేనాధిపతిగా నుండవచ్చును

మాంట్రియెల్, జూను 22 —

ఐరోపాఖండములో రెండవరంగ మేర్పడుచో, ఈ రంగములో యుద్ధము చేయు మిత్రమండలిసేన లన్నిటికిని సర్వసేనాధిపతిగా నుండుటకు ఖండాంతరములయందు యుద్ధము చేయుచున్న కెనడాసేనల అధిపతి లెఫ్టినెంటు జనరల్ మాక్‌నేటెను గారికి అవకాశములు కలవని మాంట్రియల్ గజెట్టు వాషింగ్టను విలేఖరి నేడు తెలుపుచున్నాడు బ్రిటిష్ యుద్ధకార్యాలయమువారు (వారి ఆఫీసు) ఈయనకు అనుకూలముగానున్నారు, ఇతరులకంటె ఈయనే అన్నివిధముల ఈపనికి తగినవానని వారు తలచుచున్నారు. గతి సిరికాలంలో జనరల్ మాక్‌నేటెను గారు వాషింగ్టను వచ్చినప్పుడు, ఈతని శక్తిసామర్థ్యములకును, యుద్ధనిర్వహణశాలమునకును ప్రెసిడెంటు రూజువెల్టు, అమెరికా సర్వసైన్యాధిపతి చాల సంతోషించియుండిరి, బ్రిటిష్ యుద్ధకార్యాలయంవారి నిర్ణయమును అమెరికా సమర్థించవచ్చును.

ముంచబడిన నావలు

ఉభయ పక్షాలకు కలిగిన నష్టాలు

చైనా సముద్ర ప్రాంతమున అమెరికా సబ్‌మరైనులు

వాషింగ్టన్, జూన్ 23.—

అమెరికా తూర్పుకోస్తావద్ద కారిబియను సముద్రంలోను మెక్సికో, సింగుశాఖలోను శత్రు జలాంతర్గాముల టార్పెడో ప్రయోగములవల్ల ఇటీవల మిత్రరాజ్యముల నావలు చాలా మునిగిపోయినవి.

అమెరికనునావలు ఎక్కువగా నష్టమయ్యెను

మొత్తం 287 మిత్రమండలి నావలు ముంచబడెను, లేదా చెడగొట్టబడెను. కారిబియను సముద్రంలోను, అట్లాంటిక్ సముద్రంలోను, పసిఫిక్ సముద్రంలోను మెక్సికో సింగుశాఖలోను నిన్నటివరకు ముంచబడిన నౌకలలెక్క అది.

నిన్నటివరకు పసిఫిక్కు సముద్రలో ముంచబడియుండిన 9 నావలుకూడా పైనిమొత్తంలో చేరియున్నవి.

అమెరికను నావలు 137 ముంచబడెను. బ్రిటిషు నావలు 28 ముంచబడెను. బ్రిటిషు నావలు 12 ముంచబడెను.

జపాను నౌకానష్టం

న్యూయార్కు, జూను 22:—

అమెరికాతో జపాను యుద్ధం ప్రారంభించిన నాటినుండి ఇంతవరకు 291 జపాను నావలు పసిఫిక్కు సముద్రంలో ముంచబడెను. ఈ ముంచబడిన నావలలో 1 యుద్ధనావ, 4 విమానవాహకనావలు, 18 క్రూయిజర్లు, 28 డిస్ట్రాయర్లు, 27 జలాంతర్గాములు 82 చరకు రవాణానావలు, 65 వర్తకనావలు 1 జలాంతర్గామ్యు స్వేవకనావ, 13 మందుగని నిర్మూలనవావ, 6 ఫిరంగిబోట్లు, 4 గస్తీనావలు, 4 కిరసనాయిలు రవాణానావలు 10 పప్పయినావలు, 10 ఆనబంధనావలు, 6 బిల్లర రకాలనావలు జపానుకు నష్టమైనవి.

చైనాతీరంలో అమెరికను జలాంతర్గాములు

చంకింగు, జూన్ 22:—

అమెరికావారి జలాంతర్గాములు చైనా సముద్రతీరములలో హాంగై, హాంకాంగు మధ్య తిరుగుచున్నవి. ఇటీవల బియ్యం బస్తాలు యెక్కించుకొని 7 జపాను నావలు హాంకాంగునుంచి బయలుదేరినవి. 2 రోజులైన తర్వాత 3 మాత్రమే గమ్యస్థానం చేరినవి. మిగిలినవి ముంచివేయబడెను.

జపానువారి యుద్ధనావలు కొన్ని దెబ్బతిని చెడిపోయి ఇప్పుడు హాంకాంగు రేవులో మరమ్మతు చేయబడుచున్నవి.

ఈదగ్గు చాలాస్వల్ప మైనదండీ,డాక్టరుగారూ!

కొద్ది దిగాకనుపించు దగ్గుగాని లేక పడిసెముగాని తుదకు ఎట్టిప్రమాద స్థితికి తెచ్చునో నీవు చెప్పలేవు. అలస్యము చేయకవానికి సిరోలిన్ 'రోచ్' వాడుము.

సిరోలిన్ 'రోచ్'

పెద్దవారికి, పిల్లలకు గూడా సంభవించు శ్వాసకోశముల జబ్బులకు క్షేమకరమగు టానిక్కు.

EDUCATIONAL.

THE HINDU COLLEGE Guntur, reopens on Monday 22nd June and offers instruction in the following parts and groups of the Intermediate Course of Studies.

Part I English.
Part II Sanskrit, Telugu Urdu, Hindi.
Part III (a) Mathematics, Physics & Chemistry
(b) Botany, Physics & Chemistry
(c) Agriculture, Physics & Chemistry
(d) Agriculture, Botany & Chemistry
(e) Mathematics, Accountancy & Banking
(f) Economic Geography, Accountancy & Banking.
(g) Indian History, British History & Banking.

B. RAMACHANDRA RAO, *Principal.*

నోటీసులు

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో
O. S. 179/1939 E. P. 568/41

డిక్రీహోల్డరు:—ధాయపులె సుబ్బరావు.

ప్రతివాదులు:— N. వెంకటరమణప్ప, N. లక్ష్మీనారాయణ, పోలీసు కాన్‌స్టేబుల్ A. N. 108.

పై E P. 563/41 లో ప్రతివాదుల యొక్క, పెనుకొండలో యుండు ఇల్లు జప్తీకాబడి ఏలానికి కోరబడినది. ప్రతివాదుల ఆక్షేపణలు తెలుపుటకు 10-7-42 వాయిదా వేయబడినది.

పెనుకొండ 16-6-42 } రొద్దం వెంకోబరావు, వాది వకీలు.

ఏలూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
S. C. 64/1942

వాదులు:—నరహరిపెట్టి రెడ్డియ్యగారు, పెరవలి రంగారావుగారు.

ప్రతివాదులు:—1. M. S. R. A Gupta, etc. 2. N. V. Gopal 3. Lakshmi Cinetone, Ltd.

ఈ నెంబరు వాదులు ప్రతివాదులపైన రు 800 లకు దావా తేగా నోటీసులు నిమిత్తం 30-6-42 తేదీకి వాయిదా వేసినారు. ఆరోజున ప్రతివాదులు స్వయముగా గాని, వకీలుగారిద్వారా గాని ఆక్షేపణలు తెల్పుకొనియెడల ఎక్సుపార్టీ చేయబడును.

ఏలూరు, 17-6-42 } జి. రామమోహనరావు, వాదితరపు అడ్వొకేటు.

బెజవాడ సబ్ కోర్టులో
O. S. 22/33.

వాది:—మోతీలాల్ కేసరిమల్ ఘరంవారు.
ఇన్‌సాల్వెంటు:—మాబేటి అంకయ్య.

కృష్ణాజిల్లా అఫిషియల్ రిసీవరు గారు వగయిరాలను ప్రతివాదులుగా చేర్చి పొందిన డిక్రీనిబట్టి పై వాదిఫలంవారు E. P. 46/1941 గల వారంటు దరఖాస్తు దాఖలుచేసిన దరిమిలాను సదరు డిక్రీలోని 14-వ ప్రతివాది బండి వెంకటప్పయ్య చనిపోయినందున ఆయనకు వారసుగా ఆయన కుమారుడు బండి హనుమయ్యను చేర్పించవలసినదిగా పై వాది వారసు పిటిషన్ వాఖలు చేసి E. P. పైన ఆక్షేపణ నోటీసులన్నూ వారసు పిటిషన్‌పైన నోటీసులన్నూ హనుమయ్యకు చేయించగా నోటీసుల పుచ్చుకొనందున కోర్టువారు పల్లి కేశవులకు పుత్తరువు చేస్తూ 13-7-1942 తేదికి వాయిదా వేసినారు. గనుక సదరు వాయిదారోజున సదరు E. P. పైనయున్న వారసు పిటిషన్‌పైన యున్ను ఆక్షేపణలు తెలుపుకొనియెడల వెంకటప్పయ్యకు వారసుగా హనుమయ్యను చేర్పి అనంతరవారంటుగ్రంథం జరుపబడును. గనుక యిందుమూలముగా ప్రచురపరచడమయినది.

బెజవాడ, 20-6-42. } వి. రంగాచార్యులు, బి. యే., బి. ఎల్., డిక్రీహోల్డరు వకీలు.

ఆరోగ్యమందిరము

సర్కుసుమైదానం, గవర్నరుపేట, బెజవాడ.

ఈ యుద్ధము ముగిసేవరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డా॥ ఆచంట లక్ష్మీపతి బి. ఏ. యం. బి. సి. యం. భివృద్ధిగారు ఇచ్చట చికిత్సచేయుదురు రోగులు నివసించుటకు చక్కని పడుపాయములు గలవు.

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ లిమిటెడ్.
43, హారీరోడ్డు, మంటురోడ్డు, మద్రాసు.

గంటల పంచాంగం

చిత్రభానుసం॥ నిజజ్యేష్ఠశు॥ ఏకాదశి 1942 సం॥ జూను 24 బుధవారం

బు॥ ఏ రా 3-39 స్వా రా 1-5 వర్జ్యం ఉ 7-29 మొ. 9-1 కు.

శు॥ ద్వాదశి జూను 25 గురువారం

సు॥ ద్వా రా 1-32 విశా రా 11-44 వర్జ్యం ఉ 6-22 మొ 7-25 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూన్ 23 తేది మంగళవారము

ఫార్వర్డు బ్లాక్‌పై ఆంక్ష

ఇటీవల అధికారుల ధోరణిని గమనించుచున్న వారికి, ఫార్వర్డు బ్లాకును అక్రమసంఘముగ ప్రకటించుచు ప్రభుత్వమువారిపుడు గావించిన ఉత్తరువే మాత్రమును ఆశ్చర్యము గల్గింపదు. ప్రస్తుత యుద్ధ పరిస్థితులలో ఈ దేశమున కమకు రెండే మార్గము లున్నటుల బ్రిటిషు ప్రభుత్వమువారు తలచుచున్నటు లున్నది. వానిలో ఒకటి, భారత జాతీయాశయముల నంగీకరించి దేశీయులకు స్వపరిపాలనాధికారము నొసగుట. రెండవది: భారతజాతీయ నాయకులను నిర్బంధవిధానమునకు గురిచేసి దేశమునందలి స్వాతంత్ర్యోద్యమమును అణచివేసి, "జోహుకుము"ల సహాయము పరిపాలనను సాగించుట. భారతీయుల కిపుడు స్వపరిపాలనాధికారము నొసగుటకు బ్రిటిషుప్రభుత్వమున కిష్టములేదు. అందుచే అధికారులీ రెండవపద్ధతిని అవలంబించుటకు నిశ్చయించుకొనినటు లున్నది. లేనిచో, ఇటీవల చాలచోట్ల కాంగ్రెసు ప్రముఖులైనను, ఇతరులపైనను సాగింపబడుచున్న నిర్బంధచర్యలకు వేరొక కారణము గనుపింపదు.

ప్రభుత్వమువారిపుడు ఫార్వర్డు బ్లాకును అక్రమసంఘముగ ప్రకటించుటకు, ఆ పక్షమునకును శత్రుదేశముల ప్రభుత్వములకును సంబంధము గలదని ఆరోపించుచున్నారు. ప్రజలకు దెలిసినంతవరకు ఇట్టి ఆరోపణకు ఏ విధమగు ఆధారమును కనుపింపదు. కాంగ్రెసు నందలి వేర్వేరు వర్గములవలెనే, ఫార్వర్డు బ్లాకు గూడ, భారత స్వాతంత్ర్యమును గాఢముగ నభిలషించుచున్నది. అంతకంటె వారొనర్చిన నేర మెద్దియును లేదు. ఫార్వర్డు బ్లాకును స్థాపించినది సుభాసుచంద్రబోసుగారగుట చేతను, వారిపుడు శత్రుదేశములందు తిరుగుచుండెనను వదంతులవలనను, ఫార్వర్డు బ్లాకునకు గూడ శత్రుప్రభుత్వములతో సంబంధముండునని బహుశా అధికారులు తలంచియుందురు. సుభాస్‌చంద్రబోసుగారిని గురించిన వదంతులెంతవరకు నిజమో దెలియదు. అవి నిజమైనను గూడ — బోసుగారగపడకుండ వెడలిపోయినప్పటినుండియు, ఫార్వర్డు బ్లాకునకు బోసుగారితో నెట్టి ఉత్తరప్రత్యుత్తరములును జరుగుట లేదనియు, బోసుగారి విధానమునకును ఫార్వర్డుబ్లాకు పక్షమునకును ఇపుడెట్టి సంబంధము లేదనియు శరచ్చంద్రబోసుగారును ఆ పక్షమునందలి ఇతర నాయకులును గూడ ఇదివరకు స్పష్టపరచియుండిరి. అట్టి సంబంధము గలదని నిరూపించుటకు తగిన నిదర్శనము లేనపుడు అధికారు లాప్రకటన నంగీకరించి యూరకొనవలసినది. అటుల గాక, ఫార్వర్డు బ్లాకునకు శత్రువులతో సంబంధము గలదని సాక్ష్యమున్నయెడల, అధికారు లాపక్ష నాయకులపై న్యాయస్థానములయందు చర్యగైకొని, తమ ఆరోపణలను బహిరంగముగ ఋజువుచేసియుండవలసినది. ప్రభుత్వమువారిట్టిపద్ధతి ననుసరింపనంతవరకు, జాతీయ స్వాతంత్ర్యమును వాంఛించుట దప్ప, ఫార్వర్డు బ్లాకు పక్షము మరెట్టి అక్రమచర్యకును గడంగియుండలేదనియే ప్రజలు భావించుచుందురు.

ఈ సందర్భమున, ప్రభుత్వమువారు 27 వ డిఫెన్సు నిబంధనను సవరించి, అక్రమమైనవిగ ప్రకటింపబడిన సంఘముల తాలూకు ఆస్తులను సొమ్ములను స్వాధీనపరచుకొనుటకు కొత్తగ అధికారములను గూడ కల్పించుకొనిరి. ఇట్టి అధికారములు, పీనలు కోడు క్రింద ప్రభుత్వమువారి కిదివరకే యున్నవి. ఈ సంఘములకు శత్రులతో సంబంధము గలదని అధికారులకు నిజమగు సాక్ష్యమున్నచో న్యాయస్థానముల ద్వారా అట్టియుత్తరువులను గావింపజేయవచ్చును. ఇపుడు అధికారవర్గమునకు, నిరంకుశమగు నిట్టి ప్రత్యేకాధికారముల నొసగుట వలన, దానిని దుర్వినియోగ మొనర్చుట కవకాశము లధికమగును. వారి చర్యలవలన ప్రజలయందసంతృప్తి మరింత హెచ్చును. భారతీయులయందు సంగ్రామోత్సాహమును కల్గించి వారి సహాయ సహకారముల సాధించుట కీ పద్ధతి ఏమాత్రమును తోడ్పడజాలదు.

వ్యాఖ్యలు-విమర్శలు

రష్యా సంస్మరణ మహోత్సవ సభలో మాట్లాడుతూ నిన్న మదరాసుగవర్నరుగారు రష్యా ఆదర్శాన్ని అనుసరించవలసిందిగా భారతీయులను ప్రబోధించారు. రష్యాదేశపు పరిపాలననుగురించి తామిదివరలో ఎన్నడూ ప్రశంసాపూర్వకంగా మాట్లాడలేదనిన్నీ, బ్రిటను రష్యాల పూర్వచరిత్ర పరస్పర అవిశ్వాసంతో నిండివుండినమాట వాస్తవమే అనిన్నీ ఇనప్పటికీ బ్రిటను గాని రష్యా గాని గతాన్ని విస్మరించి వర్తమాన, భవిష్యత్తులను గురించే ప్రస్తుతం ఆలోచిస్తున్నవనినిష్కపటంగా వక్కాణించారు.

* * *

బ్రిటిషువారిలోనే సోవియట్ పరిపాలనా విధానాన్ని ప్రశంసించేవారూ వున్నారు, నిరసించేవారూ వున్నారు. బ్రిటను రష్యాలకు ఈ మధ్య జరిగిన వొడంబడికలో సైతం వుభయదేశాల ప్రభుత్వాలూ ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో రెండవవారు జోక్యం కలుగజేసుకోరాదని కూడా ఒక మరతు ఏర్పరచుకున్నవి. అందుచేత పరిపాలనావిషయాల్లో ఎవరికి నచ్చినపద్ధతులు వారవలంబించి నప్పటికీ, ఉభయులకూ సమానశత్రువగు జర్మను నాజీవిధానాన్ని కుదుముట్టించడం అనే సమానాశయంలో ఉభయదేశాలవారూ ఏకమైనారు.

* * *

అనుదినపరివర్తనం చెందుతూవుండే ఆర్థిక యుద్ధసంఘటనలనుబట్టి గ్రేటుబ్రిటను, సోవియటు రష్యాలకు ప్రస్తుతం మైత్రి బలపడినమాట వాస్తవమే. కాని భారతప్రజలకు చాలాకాలంనుంచికూడా సోవియటు రష్యాయందల నిరవధికమైన సానుభూతి కర్దు. సోవియటు రాజ్యాంగవిధానాన్ని ఉత్తమలక్ష్యంగా ఎన్నుకొనే భారతప్రజానాయకులు అనేకులు లేకపోలేదు. ప్రజాస్వామ్య సిద్ధాంతా లన్నిటికీ ప్రబలశత్రువైన నాజీజర్మనీతో యుద్ధానికి తలపడిందో మొదలు రష్యాపట్ల భారతీయుల సానుభూతి మరింత అధికమయిందనికూడ చెప్పవచ్చు.

* * *

అంతేకాదు; నమ్మకద్రోహంచేసి, మోసగించి, హఠాత్తుగా పైబడిన నాజీసైన్యవాహినులను ఎదుర్కొని, నివారించడంలో ఒక్క సంవత్సరంగా రష్యనులు ప్రదర్శించిన, ప్రదర్శించుతున్న అసమానధైర్యసాహసాలు, అద్వితీయ దేశభక్తి ప్రపత్తులు, అచంచల కార్యదీక్షా కలాపాలు యావద్భారతీయులనుమహోత్తేజితులను చేసినవని చెప్పడంలో అతిశయోక్తి లేదు. సమీప భవిష్యత్తులో ఈ పోరు ఎటువంటి పరిణామాలకు దారితీయునో ఎవరు చెప్పగలరు? ఈ పోరు ఎటువంటి పరిణామాలకు దారితీసినా, ఈ పోరు ఎటువంటి పరిణామాలకు దారితీయకపోయినా, ఈ పోరు ఎటువంటి పరిణామాలకు దారితీయగలదనే విషయం మాత్రం నిస్సందేహం.

అజీర్ణమైతే భయపడకుడు

ప్రజలు అనుభవించు బాధలకు పదిలో తొమ్మిదవవంతు అజీర్ణమే కారణము. మీరు సాధారణముగా భుజించు ఆహారములో మీకు ఆరోగ్యము, సత్తువనిచ్చుపదార్థములు యుండవలెను. ఆయాహారము మీకు కడుపులో మంట గలుగజేసి, వాయువుచే కడుపు ఉబ్బిన మీరెట్లు ఆరోగ్యవంతులుగా నుందురు? లాక్టోపెప్టిన్ సేవించిన అతిత్వరలో ఈ బాధలనుండి ముక్తులగుదురు.

LACTOPEPTINE

లాక్టోపెప్టిన్ ఆహారం సహజరీతిపలె జీర్ణమగునట్లు చేయును. లాక్టోపెప్టిన్‌లోని రహస్యగుణ మిదియే. సహజరీతిపలె ఆహారము జీర్ణమగును. సహజముగా జీర్ణమగుటకు ఏపదార్థములు అవసరమో అపదార్థములన్నియు ఇందులో నున్నవి. మీ భోజనాంతరము దీనిని సేవించి పరీక్షించుడు. కడుపుబ్బరగాని, కష్టముగాని లేకుండ ఉల్లాసముతో నుందురు. మీకు రూపిన గుణములకు మీరే ఆశ్చర్యపడుదురు. లాక్టోపెప్టిన్ మూడువిధములుగా లభించును. బిళ్లలు, పొడి, ద్రవము. అందరు కెమిస్టులవద్ద, అన్ని స్టోర్లలో అమ్మబడును.

ఉచితము

ఆర్టు ఫోటోల ఆల్బం

మంచిపోజులలో అందవతులైన ఫ్రెంచియువతుల ఆర్టు ఫోటోలు ౯ అణాలు తపాలాబిళ్లలకు పంపబడును.

దీనితోపాటు రు. 2-8 ఖరీదుచేసే ఒక తులము కెమికల్ బంగారుగూడ ఉచితముగా పంపబడును.

AMERICAN CORPORATION,
(A.Pt.M.) Ravi Road, Lahore. 9(2-94)

సంగీతము అన్ని భాషలు పలుకును

మీరు సినిమాలో వినుమాదిరిగానే టాకీతార లందరిపాటలను మీ స్వంతయింట్లో కూర్చొని వినవచ్చును.

మాదగ్గర స్టాకులో నున్నవి.

హెచ్. ఎం. వి. గ్రామోఫోనులు, రికార్డు, పరికరములు.

ట్విన్, ఓరియంట్ మరియు రెక్సు రికార్డులు.

హిందూస్తాన్ న్యూ థియేటర్, టాజ్, కోహినూర్ మరియు స్టార్ రికార్డులు.

కొలంబియా, రీగల్, రీగల్ జోనోఫోన్, నళ్కా, బ్రన్స్విక్ మరియు పార్లోఫోన్ రికార్డులు.

ఓడియన్ రికార్డులు.

మెగాఫోన్ మరియు మెగాఫోన్ న్యూ థియేటర్ రికార్డులు.

జోనోఫోన్ మరియు నివట్ రికార్డులు.

ఎంగ్ యిండియా మరియు ఎంగ్ యిండియా న్యూ థియేటర్ రికార్డులు.

హచ్చిన్స్ రికార్డులు.

సన్ రికార్డులు.

నిజాం, సహెన్ షాహీ, రెయిన్‌బో, సెనోల, బాంబే మరియు డిల్‌రూబా రికార్డులు.

మా ప్రదర్శనశాలకు అందరిని మనఃపూర్వకముగా ఆహ్వానించుచున్నాము. మీకు స్వయముగా వాటిని పంతోషపూర్వకముగ ప్రదర్శించి చూపగలము. అన్ని భాషలలోను పరిశ్రాంతరకములు గ్రామోఫోనులు, రికార్డులు యెల్లప్పుడు మాదగ్గ అమ్మకమునకు సిద్ధముగా నుండును.

మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ,
26, 27 రత్తన్‌బజారు, 2/18C మౌంట్‌రోడ్, మద్రాసు.

హిందూ దేశములోని బలహీన జనులకు

ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకుడు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులనుపోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యునాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన వేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతైనవిషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమునుపొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందుల పేరు "రేజూవినా".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "నూ "రేజూవినా" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు చేసెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందువెల రూ. 5/- తపాలఖర్చు రు 0-8-0 ప్రత్యేకం.

మ॰:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

మహాత్ముని నాయకత్వం మరల దేశానికి అబ్బింది

రాజ్యాంగస్థితిగతులు - రాష్ట్రకాంగ్రెసుసభలో శ్రీ ప్రకాశంగారి సమీక్ష

"సి. ఆర్. వలలో పడిన సాంబమూర్తి"

అమలాపురం, జూను 21:—

నిన్నటిదినం ఇచ్చట సమావేశమైనరాష్ట్రకాంగ్రెసుసంఘసభలో అధ్యక్షులు ప్రకాశం పంతులుగారు సభను ప్రారంభిస్తూ యొసగిన ఉపన్యాసం ఈ దిగువ ప్రకటింపబడినది:—

సమీక్ష

వెనుక బెజవాడలో మన సమావేశం జరిగినపుడు నేను కొన్ని సంగతులు ఆవేదనతో తెల్పవలసియుండెను. అప్పటికి బార్డోలీ మీటింగు జరగడం, జనవరిలో అఖిలభారత కాంగ్రెసుసంఘసభ జరగడం అయినది. తరువాత దేశంలో జరిగిన సంగతులు మీరందరకూ తెలిసినవే. మనం అలహాబాదు అఖిలభారతకాంగ్రెసు సంఘ సమావేశం జరుగటానికి పూర్వం బెజవాడలో సమావేశమైనాము. అలహాబాదు సమావేశంలో మన రాజకీయములలో అదివరకు జరిగిన పొరబాట్లన్నీ దిద్దుకోబడినాయి. దేశానికి అదివరలోనున్న ఇతికర్తవ్యతా మూఢత తొలగింది. అధివరలో పలదని తోసివేసిన గాంధీజీనాయకత్వం, అహింసామార్గం, తిరిగి అంగీకరించి సరియైన తోవకు వచ్చాం.

క్రిప్సు రాయబారం

మరొక ముఖ్యవిషయం, క్రిప్సు రాయబారం విషయంకూడా తుది నిర్ణయంచేశాం. క్రిప్సు ఏదో దివ్యసందేశం తీసికొని దేవదూతవలె దిగుచున్నాడని దేశమంతా ముఖ్యంగా మన నాయకులుకూడా పొరబడినారు. క్రిప్సుగారి గుణవర్ణనలతో దేశం మార్మ్రోగింది. నావంటివాడు పలకంటే, బానుండదు ఊరుకొనమన్నారు. వారు బ్రిటిషుమంత్రులేలే చెప్పిరి. మనవారు వాటి నంగీకరించుటకు వీలుండదని తెలిసికొనినప్పటికీ వారికి నచ్చచెప్పదామని ప్రయత్నించారు. కాని ఆ 15 రోజులు మన నాయకులు క్రిప్సుతో రాయబారాలు చేస్తుంటే దేశంలో ప్రజలబాలగోపాలం, మన నాయకులు క్రిప్సు మాయావాసురలో పడిపోతారేమోనని ఆతురతతో మునిగియుండిరి. ఈ సందర్భంలో జరిగినవిషయాన్ని పట్టాభిగారొకరే సరిగావర్ణించారు. క్రిప్సు బోను తయారుచేయగా మనవారు బోనులోనికి వెళ్ళిగారని బోనుతలుపు పడేముందు దైవశాత్తు గాంధీజీ వారినందు పడనీయకుండ రక్షించడనీ పట్టాభిగారన్నారు. ఈమాదిరిగా మన నాయకులలో ఎవరూ ఇంతబాగుగా ఆ పరిస్థితులను వర్ణించలేదు.

సి. ఆర్. విధానం - కార్యసంఘంలో వారి పలుకుబడి

మనవారుచివరకు, యితరపార్టీలవారందరితోనూ కలసిమైనా సరే ప్రభుత్వం చేయుటకు అంగీకరించారు. ఈవిషయంలో ఒక క్రొత్త విషయం చెప్పవలసియున్నది. బార్డోలీ సమావేశంలో, కాంగ్రెసు అహింసను వదలి, హింసాదౌర్జన్యములను అంగీకరించడానికి కారకుడు ఒక రాజగోపాలాచారిగారే అని అనుకున్నాను. రాజగోపాలాచారిగారు జైలుప్రోగ్రాం ప్రారంభం నించి జైలుకుపోనవసరంలేదని బయటలోపల కూడా ప్రచారంచేయడం, గాంధీజీ కార్యక్రమం, అహింసలవలన లాభంలేదని ప్రచారం చేయడం నేను చూచి ఇదంతా ఖండిస్తూ తీర్మానంక్రింద యిస్తే ఈ తీర్మానం ఉపసంహరించుకోవలసిన దనీ, తాము అ. భా. కార్యక్రమం కమిటీలో విచారిస్తామనీ అజాద్ అన్నారు. అపుడు దానిఅంతరార్థము తెలియలేదు. తరువాత తెలిసింది. కాంగ్రెసు అహింసా సిద్ధాంతాన్ని వీడి దౌర్జన్యసహిత యుద్ధమునందుకూడ పాల్గొన సంసిద్ధత వెల్లడించవలెననే సూచన రాజగోపాలాచారిగారొకరే పట్టుపు ప్రాకులాడుచున్నారనుకున్నాను గాని కాంగ్రెసు అధ్యక్షులు అబుల్‌కలామ్ ఆజాద్, పండిత నెహ్రూగార్లు కూడా వారి యుద్దేశములతో ఏకీభవిస్తున్నారని నాకు తెలియలేదు.

వార్ధాలో గాంధిగారి వైఖరి

ఇది గ్రహించే గాంధీజీ వార్ధాలో జరిగిన అ. భా. కాంగ్రెసు సంఘ సమావేశంలో తన అహింసాసిద్ధాంతానికి వ్యతిరేకమైన తీర్మానంపై ఓటింగు అవసరంలేకుండానే అంగీకరింపవలసిన దని వారు కోరడం, వారి సిద్ధాంతాన్నే బలపర్చవలసిందని, వారు కోరిన దానికి వ్యతిరేకంగా, తీర్మానం త్రోసివేయవలసిందని నేను పోట్లాడడం అనే విచిత్ర పరిస్థితి అపు దేర్పడింది. గాంధీగారు చేయవలసినదని చెప్పేదానికే వ్యతిరేకంగా చెప్పుచున్నారే మని మిత్రులు అడిగారప్పుడు, వారికి ఏసుక్రీస్తు జూడాస్ సంగతి జ్ఞాపకం చేశాను.

గాంధిజీ విచిత్రవ్యక్తి. వారతరానాడు తన ప్రియసిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిర్ణయింపవలసినదని తానే ఏలకోరినాడా అనుకున్నాను. ఒకవేళ పొరబడినాడా అనికూడా అనుకుంటిని. కాని గాంధిజీ ఈవిధంగా తన ఎదుర్కొన్నవారిని క్రొత్తమాదిరి శిక్షిస్తాడు. వార్ధాతీర్మానం అయిన 24 గంటలలో ప్రపంచమంతా, భారతదేశానికి గాంధీ పీడ వదలిపోయింది అని ఒకటే తంతివార్తలు వెలువడ్డాయి. బ్రిటీషువారుకూడా, గాంధీ తనివదలిపోయినది గనుక యిక భారతదేశాన్నంతా దౌర్జన్యపద్ధతిలోనికి దింపి యుద్ధం స్వేచ్ఛగా సాగింపవచ్చునని ఆశపడినారు. నిజంగా అహింసా సిద్ధాంతం మీద ఈ 25ఏండ్లపండే ఇంతింతవిజయాలను పొంది, ఇంతశక్తి సంపాదించిన మనం, ఈవిధంగా మనధర్మం విడవాడి, మనవాయసన్ని పోనాడుకొని, మేము మీదౌర్జన్యపద్ధతే అంగీకరిస్తాం, మారణహోమాలలో పాల్గొంటాం, మా కేలగైనా స్వరాజ్యం ప్రసాదింపవలసినదని క్రిప్సుశాస్త్రిమీద పడి వరపడ్డ నేను బ్రతికుండగా మనకు కల్గుతుందని ఎన్నడూ అనుకొనలేదు. భారతదేశ దురదృష్టంవలన మనకు విజయం కల్గుతున్న తరుణంలో ప్రతిసారి ఈలాంటిదుస్థితే మనవాయకునియెడల ఈలాంటి అవిశ్వాసమే, మన కార్యక్రమంపట్ల ఈలాంటి అపనమ్మకమే కల్గడం, మన ముఖ్యులలోనే ఎవరో యొకరు ఎదురువాడ లేరతీయడం, వానితో మనప్రయత్నం అంతా బుగ్గిపాలు కావడం సంభవిస్తోంది. ఈసారికూడా, మనం కూపవన్మండీ, మంత్రులు, శాసనసభ్యులు, కాంగ్రెసువారూ, అందరూ ఒక్కసారి మహాత్ముని ఆదేశంప్రకారం, జైలులోనికి పోయి, బ్రిటనులో గగ్గోలు పుట్టి, భారతదేశంతో ఏవిధంగానైనా సంధిచేసికోవాలని, అన్నిపార్టీలతరపున 20 మంది పార్లమెంటు సభ్యులు భారతదేశానికి పంపవలెనని యొక ప్రక్క, అచటి స్త్రీల సంఘములచేత మన స్త్రీల సంఘములకు విజ్ఞప్తులు చేయించుట యొకప్రక్క జరుగుచుండగా, మనరాజాజీవంటి ముఖ్యవాయకుడు, గాంధిజీ కార్యక్రమం తప్పని, అహింసావిధానం నిరుపయోగమనీ, జైలుకు వెళ్ళడం అనవసరమనీ ప్రచారంప్రారంభించే సరికి, అంతా భగ్నమైపోయింది.

సాంబమూర్తిగారు రాజాజీతో వెళ్లనని, చెప్పి వెళ్లిరి

ఈబెజవదలో మనసాంబమూర్తిగారుకూడా పనిచేశారు. మద్రాసులో రాజగోపాలాచారి మాట్లాడేసభకు తనను అధ్యక్షుతనహింసమని తన్ను అడిగినారనీ తానంగీకరించానని ఆ క్రితంరోజేవచ్చి నాతో అన్నారు. సరే, చేస్తే చేయండి, ముందుగా ప్రకటించడంకూడ ఎందుకన్నారు. కాదని మరునాడుదయం పత్రికలలో ప్రకటించారు. సాయంకాలం సభజరిగింది. మరునాడు వారు మరలవచ్చి, తనను రాజాజీ, దక్షిణదేశ సంచారానికి వెంటరమ్మంటున్నాడని, 18,19 తేదీలలో రాష్ట్రకాంగ్రెసు సమావేశం ఉన్నదికనుక రానని చెప్పినానని, తనకు వెళ్ళే యుద్దేశం లేదనీ చెప్పారు. తరువాత కలవలేదు. ఇంతలో తిరుచనాపల్లికి రాజగోపాలాచారితో కలసివెళ్ళారు. మన రాష్ట్రసంఘ సమావేశం ఒకటి రెండు రోజులు వాయిదా పడింది. కనుక వెళ్ళారు. అంతటితో వెనుకకు తిరిగి వస్తారనుకున్నాను గాని తిరుచనాపల్లినుండి తంజావూరు, అక్కడ మండి మధుర, ఈవిధంగా రామేశ్వరయాత్ర అంతా చేసి తిరిగివచ్చారు. ఈవిధంగా వారినికూడా వెంటతీసికొని వెళ్లగల్గినాడంటే, ఆప్రజ్ఞ రాజాజీలో యున్నది.

ఆంధ్ర శాసనసభ్యుల ప్రశంస

కాని మన ఆంధ్ర ఎం. ఎల్. ఏలు, ఎం. ఎల్. సీలు, అలహాబాదు రాలేకపోయినా రాజాజీ ప్రచారానికి విరుద్ధంగాను, గాంధిజీ అహింసాసిద్ధాంతమే అనుకూలముగాను తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించినందులకు వారినందరిని అభినందిస్తున్నాను. ఈసందర్భంలో కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా ఆజాద్ తాను గావించిన ప్రకటనలో ఆంధ్ర, కన్నడ, కేరళరాష్ట్రాలను అభినందిస్తూ, తమిళనాడు పైవారి ననుసరించాలని ప్రకటించాడు. ఈ విషయం మనం గర్వింపదగినది.

అమెరికా సహాయం

మనలో చాలామందికి యీజూకట్టు మన కేదో ఉపకారం చేస్తాడనే భ్రమయున్నది సామాన్యులమాట ఎందుకు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులలోనే యున్నది. కాని గ్రేడీ కమీషన్‌వారు నివేదికయిస్తే ఆయాశ అడియాస అని తెలియగలదు. మన స్థితి అలాయున్నది.

ఈమధ్య రాజగోపాలాచారిగారు ప్రసంగిస్తూ ఊరకయుండుట అహింసకాదు, అని గాంధిజిని ఎత్తిపొడిచారు. 20 ఏండ్లు గాంధీగారి శిష్యరికం చేసి ఈ విధంగా మాట్లాడితే దేశంఏమైనా హర్షిస్తుందా, ప్రజలు నవ్వరాయనియైన వారికి తోచకపోవడం ఆశ్చర్యంగా యున్నది.

గాంధిజి నాయకత్వం

మనం ఎన్నిసార్లు తప్పదోవని నడిచినా గాంధిజి మరల మరల మనలను దిద్దుచూనే యున్నారు. ఈ పర్యాయంకూడా 20 ఏండ్ల నుంచి వీరందరినీ ఈ స్థితికి తెచ్చితినే వీరు తప్పుత్రోవ బోవుచున్నారే యని మరల కష్టమును తానే చేబూని నడుంకట్టి మరల మనం నిర్మించే స్వరాజ్యమే మనదగుతుకాని, ఎవరో యిచ్చే స్వరాజ్యము మనది కాదని చెప్పుచున్నారు. వారినాడు బ్రిటిషువారిని ఈ దేశంనుండి లేచిపొమ్మంటే, వారు లేచిపోయినారనే అనుకొనుడు. అంతేమాత్రమున మనకు స్వరాజ్యము లభించినట్లా. మనం ఏనాడు దేశమందన్ని గ్రామాలను స్వయంపోషకములుగా ఏర్పాటుచేయగలమో ఆనాడే నిజమైన స్వరాజ్యం లభిస్తుంది. అలాచేయకపోతే, మనంపొందేస్వరాజ్యం ఇంగ్లీషువాడు నడిపించే స్వరాజ్యంలాగే యుంటుంది.

తూర్పుగోదావరిజిల్లా బ్రిగేడు క్యాంపు

డిఫెన్సు రూల్సుక్రింద నిషేధింపబడుట

రాజమహేంద్రవరము, జూన్ 21:—

తూర్పు గోదావరిజిల్లా మేజస్ట్రేటు గారగు శ్రీయం. యస్. శివరామన్ ఐ. సి. యస్. గారు, నేటినుండి రాజమహేంద్రవరములో ప్రారంభమగుతూన్న తూర్పు గోదావరి బ్రిగేడు ఇన్‌స్ట్రక్టర్సు క్యాంపును డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు 58 (1) క్రింద నిషేధించుచు నిన్న ఆర్డరును వేసిరి. ఈ ఆర్డరు తూర్పుగోదావరి బ్రిగేడు కార్యదర్శియగు శ్రీ జి. యస్. బాలాజీదాసుగారిపైనను, తూర్పుగోదావరిజిల్లా విద్యార్థుల ఫెడరేషన్ కార్యదర్శియగు శ్రీ బి. వి. రమణమూర్తిగారిపైనను అమలుజరుపబడినది. ఈ క్యాంపులో మిలిటరీ సంబంధమగు డ్రిల్లు నేర్పుదురని అధికారులకు తెలియవచ్చినదిగా నోటీసులో వ్రాసిరి. (స్వ. వి.)

పెనుగొండ బాబయ్య ఉరుసు

కలెక్టరుగారు నిలిపివేసిరి

అనంతపురం, జూను 22:—

పెనుకొండ చుట్టుముట్టు గ్రామములలో మలేరియా వ్యాధి వ్యాపించియుండుటచే, జిల్లా ఆరోగ్యాధికారుల సలహాపైన జిల్లాకలెక్టరుగారు పబ్లిక్ హెల్తుచట్టంక్రింద పెనుకొండ బాబయ్య ఉరుసు జరుగకూడదని నిషేధించిరి. ఉరుసు 24 వ తేదీనుండి ఒకవారము రోజులు జరుగవలసియుండెను. (స్వ. వి.)

లోహపు మార్కెటు

మదరాసు, జూన్ 23:—

రంకుమలామురేకులు:— డోరియా రేకులు 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట 88-0-0
26 ,, ,, బండలు 60-0-0
సాదారేకులు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు 24 గేజి, రూ 48-0-0
,, 26 గేజి రూ 55-0-0

మెటలోషీట్సు గుండ్రనివి యం.యస్.

చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)

అంగుళం. యస్. గుండ్రనివి 8/16 60-0-0
1/4 50-0-0 5/16 40-0-0
3/8 టు 1 36-0-0 1 1/2" టు 1" 36-0-0

కడ్డీలు వివిధ సైజులవి హండ్రెడ్వెయిటుకు 80-0-0 రూపాయలనుండి 40-0-0 రూపాయల వరకు.

స్క్వేడిమ్‌కడ్డీలు 3/4" టు 3/4" × 1"టు3" 65-0-0
ఆక్సిల్ కడ్డీలు 1 1/2" నుండి 2 40-0-0

(ఉక్కు రేకులు బారంవెల)

(ధరలు నూటికి ప్రకారం)

4" × 2" × 2 రేకులు బా. 1-కి 35-0-0
,, ,, ,, 40-0-0

అం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు)
3/16" టు 3/8" 50-0-0

అం. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2" 45-0-0
,, 3/8" × 1" టు 1 3/4" 45-0-0

మూళ్లతీగె 75 పౌనుల చుట్ట 1 కి 35-0-0

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 22:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	28-1/2	28-1/2
వాయిదా	28-1/2	28-1/2
బొంబాయి బంగారు పా.	8-8-10	8-8-0

లండను స్టాక్‌మారకము

లండను, జూన్ 22

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3 1/2% పా	64/-	64/-
కాన్‌సోల్సు 2 1/2%	82 1/2	82-3-8
స్వర్ణములోను 3 1/2	107 1/2	107-3-8
యుద్ధపత్రములు 3 1/2	105-1/16	105/-
ఫండింగులోన్ 4%	115-1/8	115-1/16
విక్టరీబాండ్లు 4%	114-9/16	114-1/2
వార్టర్డు బ్యాంకు ఐ. ఎ. & సి,	7-5/16	7-1/4
ఈస్టరను బ్యాంకు పా	4-1/4	4-1/4
హాంగ్‌కాంగ్ స్యాంగే బ్యాంకు	59 1/2	58/-
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	28 1/2	38 1/2

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 22 —

	శనివారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
జూలై	18 24/18.24	18.32/18.34
అక్టోబరు	18.55/18.56	18.68/18 70
డిసెంబరు	18.68/18 68	Unrecived
జనవరి	18.74/18.74	18.88/ 8 88
మార్చి	18 86/18 86	19 00/19 00
మే	18.96/18 96	19 09/19 09
మధ్యరకము హాజరు	19 86	19.96

July (Highest) 18.37 at 10.18
,, (Lowest) 18.21 at 10 00

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 22 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	199 8-0
ఉగ్రా	(జూలై)	170-8-0
బెంగాల్	(జూలై)	164 0-0
బోంబాయి అత్యధికధర	(జూలై-ఆగస్టు)	201-0-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	187-8-0

మాదిధరల నిలకడతో ప్రారంభమై కొంత జేరం జరుగుటవల్ల పెరిగి తరువాత లాభనిర్ణయంచేత తగ్గి ముగింపువేళకు స్థిరపడెను.

బంగారు వెండి ధరలు

బొంబాయి, జూన్ 22:—

బంకాలబంగారు తయారు తు 1-కి	49-4-0
మొదటి వాయిదా (డ్యూటితో)	49-2-0
రెండవ వాయిదా ,,	
వెండి 100 తులములకు తయారు	84-4-0
మొదటి వాయిదా (డ్యూటితో)	82-0-0
పవరను 1-కి	87-8-0

ఎప్పటికప్పుడు హాజరు 1/4% వడ్డీ

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 22:—

ఆముసెగింజలు	(ఆగస్టు)	రూ 8-5-8
తేరుపెనగలు	(ఆగస్టు)	రూ 60-8-0

(అ. పై)

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 23 —

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
మెషిన్‌పప్పు ఆఫీసురకం	42-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	90 0.0
ఎక్సెల్లర్	93-8-0 94-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-10-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు	
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	135-0-0

చక్కెర

ఫ్యాక్టరీ యస్. యఫ్. ఓ. ఆర్.

నెల్లికుప్పం	32-2-6
మదరాసు ధర	34-2-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 23:—12 30 కం॥

పవరను 1-కి	(టోకుధర)	87-8-0
పవరను 1 కి	(చిల్లరధర)	87 10.0
మింటుబార్ గోల్డు తు॥ 1-కి	(రెడి)	49 4.0
గోల్డుమూసా తులము 1-కి		48 14 0
సీమవెండి తులము 100-కి	(రెడి)	84-0-0
వెండి ,,	(వాయి)	82.8.0
వెండి తులం 1-కి		0 14 0

వారమున కొకసారి శిరోజములను శుభ్రపరచుటకు నిబంధనలు

అర్యులారా, మీరు గ్రహింపవలసిన అమూల్యమగువిషయము ఇదిగో!

1 ఒకసీసా టాంకో కొబ్బరనూనె షాంపూను కొనుడు (స్వల్పవెల నేడేకొనుడు.)



2 వెంట్రుకలను మర్దన చేయుడు.

3 నురుగు సమృద్ధిగా లభించువరకు షాంపూను ధారాళముగా పట్టించుడు. శుభ్రమైన నీటితో కడుగుడు. వెంట్రుకలను ఆరనిండు.

4 బ్రష్‌తో తుడిచి, వెంట్రుకలను రుద్దిన మీపట దాని ఫలితమును చూచి ఆనందించుడు.

టామ్‌కో కొబ్బరనూనె షాంపూ మీవెంట్రుకలను మృదుపరచును, గట్టిపరచును. మెరుసు రిచ్చును. ఎల్లప్పుడు వాడుడు. అన్ని గొప్ప అంగళ్లలో దొరకును.

టామ్‌కో
కొబ్బరనూనె షాంపూ
టామ్‌కో సేల్స్ డిపార్టుమెంటు,
మదరాసు & సికింద్రాబాదు.

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ తాతాపురం, బొంబాయివారిచే తయారుచేయబడినది.

అసమానమైన రేడియం ఎమరి



రేడియం ఎమరీ తనివగ్రేడెడ్ గ్రేయిలులో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును.

రేడియం ఎమరీ రైసుమిల్లులు, పిండిమరలు, ఎమరీపేపరు, ఎమరీగుడ్డ తయారుచేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆర్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రోప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బ్రదర్సు,
గోరి బిడ్ నూర్ (మైసూరు సంస్థానం)

రేడియం ఎమరీ దగుపబోటనూడ దొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్,
ఎం. వూరి వీరయ్యవీధి, బెజవాడ.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ఆఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కటలాగు ఉచితము.

వేదం వేంకటరాయశాస్త్రిగారి
కథా సరిత్సాగరము

అద్భుత నీతి వ్యవహార కథలు. సులువైన వచనము.

భాగములు I, II, III, V, VI సిద్ధముగా నున్నవి. IV భా. అచ్చునున్నది. ఒక్కొక భాగము రు. 1-4-0. వేదం వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్, పొగతోట, నెల్లూరు.

అడ్రసు మార్పు

ప్రస్తుతయుద్ధపరిస్థితులచే కాకినాడ కాకర రాయలంక రామారావుగారి ఆఫీసు శాశ్వతముగా తణుకు మార్చడమైనది. హోమియోపెథిక్ హాలు, నెల్లూరు రోడ్డు, తణుకు.

ఆర్షరసాయనశాల

ముత్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు

1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ సెం. 6
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలనిరోధనమును చక్కగా కలిగించును. 1 కు॥డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అందు కంపెని, No. 2
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

సిమ్లా కాల్కా రైలు దురంతము

నేరస్థుల ఆచూకీ నొసగువారికి బహుమానం

లాహోరు, జూను 22:—

జూను 20 తేదీ రాత్రి సిమ్లా కాల్కా రైలు మోటారు ఆపి 4 ప్రయాణికులను కాల్చివంపి, మరి 4 గురికి గాయాలు కలుగజేసిన నేరస్థులను పట్టుకోటానికి వీలయ్యేటట్లు ఆచూకీ నొసగువారికి 10 వేల రూ 5 స్క్వయర్ల భూములు (ఒక స్క్వయరు దాదాపు 28 ఎకరాలకు సమానము) యిచ్చునట్లు పంజాబు ప్రభుత్వం ప్రకటించియున్నది. ఈ బహుమానమునకు ఎవరు ఎంతవరకు అర్హులో నిర్ణయించే అధికారము పంజాబు సి. ఐ. డి. పోలీసు డిప్యుటీ ఇన్‌స్పెక్టర్ జనరలు కుకలదు.

ఢక్కాలో మళ్లీ అల్లర్లు

నలుగురు చనిపోయిరి

ఢక్కా, జూను 22:—

నిన్న ఢక్కాలో మళ్లీ అక్కడక్కడ జరిగిన సంఘర్షణలలో మొత్తంమీద 4 గురు చంపబడిరనియు 17 మందికి గాయాలుతగిలినవనియు సమాచారం తెలుస్తున్నది. గాయాలు పొందినవారిలో 4 గురు ప్రథమచికిత్సపొందిరి.

ఢక్కా సంరక్షణ సీక్కము నిన్న రాత్రినుండి అమలులో పెట్టబడెను. నిన్న రాత్రి 10 నుండి ఉదయం 7 గంటలవరకు జిల్లామేజిస్ట్రేటు కర్ఫ్యూ విధించెను.

అల్లర్లు జరిగిన ప్రాంతాలలో బందోబస్తుకై సైనికులు ఉంచబడియున్నారు.

Educated men are wanted in the Royal Indian Navy as Signalmen and Telegraphists. Here is a fine opportunity of earning good pay and working under excellent conditions with good prospects for the future.

Pay on entry as follows :—

Signalmen and Telegraphists Rs. 60/- per month

Liberal free rations are provided. Uniform is issued free and an upkeep allowance granted.



For further particulars apply to the nearest Recruiting Office.

Join the

ROYAL INDIAN NAVY

GA - 105

రష్యా ఆదర్శం

మద్రాసు గవర్నరు ప్రశంస

నగరంలో రష్యాదినోత్సవములు

మదరాసు, జూన్ 23:—

మదరాసు ప్రభుత్వం వారు నిన్నను రష్యాదినం జరిపిరి. రష్యా యుద్ధంలో చేరిన ప్రథమ వార్షికోత్సవమగు నిన్నను కార్మికుల ఊరేగింపులు ఏర్పాటుచేయబడెను. వి. పి. హాలులో బహిరంగసభకు అనేక మంది పెద్దలు ఉద్యోగులు విచ్చేసిరి. సభికులపల గూడ అనేకమంది చేరి వినిరి.

ఆల్బర్టు జేసుదాసను యస్. ముత్తయ్య మొదలిగార్లు ప్రథమమున ఉపన్యసించిరి.

గవర్నరుగారి ప్రసంగం

పిమ్మటగవర్నరుగారు ఉపన్యసించుచు, యీ సభికు యింతమంది వచ్చుటయే రష్యాయెడల సానుభూతి యిక్కడివారందరికి ఎక్కువగలవనుటకు నిదర్శన మనిరి. నిరుడీనాడు జర్మనీ స్వార్థదృష్టితో పవిత్రమగు ఒడంబడికను అతిక్రమించి రష్యాపై యుద్ధం ప్రారంభించినందున యీదినం అపకీర్తిభాజనమగు దిన మనిరి. నేటి యుద్ధంలో గొప్ప మార్పు తెచ్చిపెట్టినదినమగుటచే యీదినం ప్రఖ్యాతదినము. రష్యాపై యుద్ధం ప్రారంభించినపుడే జర్మనీ తనగోయి తాను త్రవ్వుకొనుట ప్రారంభించినది. ఏడాది క్రిందట యీనాడు హిట్లరు ఏమి వాగ్దానంచేసెనో? మాస్కోలో, కార్కోవులో ఉత్సవములు ప్రకటిస్తానెను. ప్రారంభంలో రష్యా తయారుగా లేనందున జర్మనీ కొంచెం విజయం పొందినమాట నిజమే కాని రష్యా తయారయి, రష్యనుల దరనూటికి నూరు పూర్తిగ ఐకమత్యము గలిగి తిరుగబడుటకు దాడివచ్చిన శత్రువు తరిమివేయబడెను. ప్రపంచంలో కల్లా అత్యద్భుతమైన సైన్యం, జర్మను యువజనంలో మేలిసరకంతా నిరుడు హిట్లరు రష్యాపైపంపెను అది యిపుడు చచ్చియో, గాయపడియో, మంచుకు గడ్డకట్టియో నిర్జీవమైంది. అట్లు జర్మనీ ఓడిపోయిందనిగాని, యికముందు మరికొన్ని విజయాలు పొందలేదనిగాని, విజయ మప్పుడే మనకు చేకూరిందనిగాని చెప్ప వీలులేదు. జర్మనీసైన్యం ధైర్యం తగ్గిపోవుచున్నది. మిత్రమండలిధైర్యం సైన్యం పెరుగుచున్నది.

అభిప్రాయాల్లో మార్పు

గెలిచినవాత యుద్ధసాధనములు యిదివరకుగల పద్ధతులు యిప్పటిపద్ధతులకు మార్పునగూర్చి తెలిపి, గవర్నరుగారు ప్రస్తుతం మనకు విజయము చేకూరకపోయినను, యింకనెంతకాలంవరకో చేకూరదనుకున్నను, రష్యనులు (సైనికులే కాదు ప్రజలందరు చేరి) హిట్లరును చావదెబ్బకొట్టిరి.

అమెరికా రష్యా ఇంగ్లాండుల ఏకభావము

ఆలస్యంగానైనా జర్మనీ ఓడకతప్పదు. ఈ యుద్ధానికి పూర్వం అమెరికా, ఇంగ్లాండుల మనోభావాలకు రష్యా భావాలు ఒకటికావు. రష్యా ప్రభుత్వవిధానం యిదివరకు నేను మెచ్చుకొంటిననుట మోసమగును. కాని యిపుడు గడచినమాట గూర్చి ఆలోచించుటలేదు. రష్యాగాని ఇంగ్లాండు గాని, అమెరికా గాని గతం గమనించుటలేదు. గడుస్తున్నకాలం, గడువబోయే కాలంగూర్చియే యోచించుచున్నాము. గతం మరచి, ప్రస్తుతమును, భావిస్థితి గూర్చి విచారించుట అందరికి శ్రేయస్కరము. ఈసిద్ధాంతం ప్రత్యేకవ్యక్తుల జీవితములందు, దేశాల జీవితమునందు గూడ నిజమే. ముందు జీవితాలు గడచినజీవితాలవలె నుండవు. అందుకనే కమ్యూనిస్టు పద్ధతినలుపరిచిన సోవియటు రష్యా, రాజరికం వదలని బ్రిటను, ధనికుల ప్రాబల్యంగల అమెరికాలు యిపుడు ఏకమయి, 1939 సం॥లోని మనోభావాలను 1918-1939 మధ్యకాలంలో భావాలు తలపోయక, రానున్న వత్సరాలగూర్చియే తలంచుచున్నవి. యెంతత్వరలో విజయం చేకూర్చగలమని యోచించుచున్నవి.

రష్యాకుసహాయం

అందుకనే మిత్రమండలి దేశాలన్ని కలసి రష్యాకు సహాయం చేయడానికి స్థిరసంకల్పం చేసుకొన్నవి. ఇంగ్లాండు-రష్యాలు అన్యోన్య సహకార ఒడంబడిక గావించుకొన్నవి. ఇటీవల జరిగిన ఒడంబడికలలోకల్ల చిరకాలం ఉండి, తిరిగి పునరుద్ధరింపబడగల ఒడంబడిక యిది ఒక్కటే. బ్రిటను రష్యాలు నిజంగా వ్యాపారసరళిలో నున్నవి. ఉభయుల శక్తిసామర్థ్యములను, ధీశక్తిని కలిపి, యుద్ధానంతరప్రపంచమునకు ఆదర్శముగ నుండగలరు.

రెండో యుద్ధరంగం

జర్మనీకి రెండోవైపు యుద్ధం ప్రారంభించడం మంచిదేగాని, జయించే అవకాశంలేనిది అటువంటిది ప్రారంభించి ప్రయోజనంలేదనియు, వేరొక సైనికదళాన్ని పంపి మరలించి తెచ్చుటవలన రష్యాకు సహాయం చేయజాలమనియు చెప్పిరి ఇపుడు మనం పూర్తిగ తయారుకాకున్నా, అంతకంతకు మిత్రమండలి బలమధికమగుచున్నది. రెండో యుద్ధరంగం ప్రారంభించినచో ఇంగ్లాండు అమెరికా ఇండియాలనుండి లక్షలకొలది జనంపోయి జర్మనీని శాశ్వతంగా అణచివేయగలరనిరి. రష్యా కాసంగతి తెలిసియే, రష్యా రెండోరంగంగురించి తొందరపడలేదు. ఇపుడు జర్మనీపై జరుగుచున్న రాయలు విమానదళం దాడి రెండోరంగం ప్రారంభించినట్లే ఎంచవచ్చును. రష్యాకు వాగ్దానంచేసిన సహాయం అంతా పంపబడిన దని సర్ స్టాఫర్డు క్రిప్సుగారే తెలిపిరి. కొన్నిచోట్ల మలయా మున్నగు ప్రాంతాలలో ఆయుధసామగ్రి చాలలేదని ధైర్యాడుచేసే వారు ఒకటాంకు రెండుచోట్ల ఉండలేదని తెలుసుకోవలెను.

ఏకలక్ష్యంతో పనిచేయవలెను

రష్యాలో ప్రజల ఐకమత్యం అందరికి ఆశ్చర్యం కలిగించును. గతం మరచిపోయి శత్రువును తరిమివేయ దీక్షతో యిక్కడ మాత్రం అందరు ఐకమత్యంతో నుండలేరా అనిపిస్తుంది. యుద్ధం ఎపుడు ముగుస్తుందో ఎవ్వరు చెప్పలేరు. రేపేమిజరుగునో కూడ తెలియదు. కాని యింకా చెడువార్తలు రావచ్చును. ఇంకా ఎక్కువ ఘోరవినాశపు వార్తలు తెలిసి భావిస్థితి ఊహించుటే భయముగనుండు స్థితి రావచ్చును.

కాని భిన్నాభిప్రాయాలు కలవారు, భిన్నరిత్వాలు ఆదర్శాలు కలవారందరు కలసి, ఏకలక్ష్యంతో పనిచేయుచో ఫలితం ఒక్కటిగనే యుండును. అది జయం పొందుటే కనుక మీరంతా ఐకమత్యంతో ఒకేజాతిగ నుండి ఎంతటి బలవత్తరమైన శత్రువునైన తరిమివేయవలెను. అందుకొరకు ప్రస్తుత స్థితిగమనించి యుద్ధోన్ముఖులుగ నుండవలెనని గవర్నరుగారు కోరిరి.

మేయరు వి. చక్రయ్యచెట్టిగారు ఉపన్యసించుచు రష్యా జర్మనీ ఓడిస్తుందన్న విషయంలో తనకెన్నడు సందేహంలేదనిరి. టి. ఎస్. నటరాజనుపిళ్ళగారు వందనములర్పించుటతో బ్రిటిషు జాతీయగీతం బ్యాండువాద్యంతో సభముగిసెను. గవర్నరు సతి గూడ సభికులచ్చెను.

కార్మికసంఘాల సభ

మద్రాసు నగరంలోని వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యాన రాయపేట పాతకాంగ్రెసు భవనంలో డా॥ కృష్ణాభిరామన్ అధ్యక్షతను రష్యాదినోత్సవము జరుపబడి రష్యాకు అభినందనము లందజేయుచు తీర్మానించబడెను. శ్రీ ఎ. డి. వెంకటాచారి, శ్రీ టి. టి. కృష్ణమాచారి, ఎం. సీతారామనాయుడుగారలు మాట్లాడిరి.

విద్యార్థుల ఉత్సవం

పెరంబూరులో నిన్న సాయంత్రం శ్రీ వి. కణ్ణియప్పన్ అధ్యక్షతను విద్యార్థులు రష్యా సానుభూతి ఉత్సవమును జరిపిరి.

సైదాపేటలో సభ

శ్రీ గోపతి నారాయణస్వామిచెట్టి అధ్యక్షతను సైదాపేట పురపాలక సంఘ భవనంలో సోవియట్ దినోత్సవము జరుపబడెను. శ్రీ వి. ఎస్. విశ్వనాథరావు (కలెక్టరు), ఎం. సి. రాజాగారలు జపానువాడి నెదుర్కొనవలసిన ఆవశ్యకతను దెలిపిరి.

గ్లాస్టరు ప్రభువు

మదరాసు, జూను 23:—

రాజసోదరుడు గ్లాస్టరుప్రభువు ఆదివారం సాయంకాలం మదరాసు విడచిపోయెను.

ఉద్యోగుల మార్పులు

ఎస్.ఆర్. కేదారిరావుగారు, అసిస్టెంట్ లెక్చరరు (రాజమండ్రి) సైదాపేట టీచర్సు కాలేజి లెక్చరరుగను, పి రామానందిరావుగారు (పాలఘాటు) మదరాసు ప్రెసిడెన్సీ కాలేజి ప్రొఫెసరుగను మార్చబడిరి.

గౌ॥ వ్యా. అబ్దుల్‌రహిమానుగారు వేసంగి సెలవులకు చేర్చి మరి 10 రోజులు సెలవు తీసుకొనిరి.

సర్ సి. పి.

సర్ సి. పి. రామస్వామయ్యరుగారు 22 ఉదయం మదరాసు వచ్చి రాత్రి తిరువాంద్రం పోయిరి.

ధాన్యం కంట్రోలు ఆఫీసరులు

మద్రాసు, జూన్ 23:—

ఎస్. జి. గ్రిబుగారు, మదరాసు పుడు గ్రేయిన్సు కంట్రోలు ఆఫీసరుగ నియమింపబడిరి. వారిఆఫీసు చిపాకులో నుండును. బెజవాడ, మదరాసు, కడప, కోయంబతూరు, తిరుచునాపల్లియందు వారి అసిస్టెంటు ఆఫీసరులు నియమింపబడిరి.

మదరాసు ప్రెసిడెన్సీకాలేజి విద్యార్థుల సెలెక్షను కమిటీ జూను 24 తేదీ సమావేశమయి, మరునాడు ఫలితాలు ప్రకటిస్తారు.

యుద్ధనిర్వహణకు అవసరమగు కార్యములు

ఉత్తరువులు ప్రకటించునప్పుడు ప్రభుత్వం అనుసరించువిధానం

ఒరిస్సా ప్రభుత్వప్రకటన

కటకం, జూన్ 21:—

ఉత్కళ రాష్ట్రములో యుద్ధకారణములవల్ల కొన్ని ప్రాంతములనుంచి ప్రజలను పంపివేయుట మొదలైన పనులను చేయవలసిన ఆవశ్యకతనుగురించి ఉత్కళ రాష్ట్రీయ ప్రభుత్వమువారి లాగున వక ప్రకటన చేశారు.

"సైనికశాఖవారి ఆవశ్యకతల నిమిత్తము రాష్ట్రీయ ప్రభుత్వమువారి రిటీవల విధిలేక కొన్ని పనులను చేయవలసివచ్చింది. ఇండియాలో యుద్ధము జరిగేయెడల దొరతనము వారి రిటువంటి పనులను యింకా చాలా హెచ్చుగానే చేయవలసివస్తుంది. అందువల్ల ప్రజలకు చాలా యిబ్బందులు కలుగవచ్చును.

1. సైనికశాఖవారికి కావలసిన ప్రాంతములలో నివసిస్తున్న ప్రజల నా స్థలములలో నుంచి పంపివేయుట.
2. దేశరక్షణకు సంబంధించిన సైనిక ప్రదర్శనములను జరుపుట.
3. రాకపోకలకు కావలసిన బండ్లు మొదలైనవాటిని వశపరుచుకొనుట, లేదా వాటిని తీసుకొని పోగూడదని ఆజ్ఞాపించుట.

ఇండ్లను ఖాళీచేయడం

ప్రజలు తమ యిళ్లను వదలిపోవునట్లు దొరతనమువారు నిశ్చయించిన యెడల చాలా వ్యవధివుండగానే వారికి తెలియచేస్తారు. వారు మరివక చోట స్థిరముగా నివసించుటకు యేర్పాటులను చేసుకొనుటకు కొంతకాలము పట్టునగనుక అంతవరకు వారు నివసించుటకు దొరతనము వారు వారి నిమిత్తము కుటీరములను కట్టిస్తారు. ఇళ్ళను వదలవలెనని అత్యవధిగా దొరతనమువారు ప్రజలకు తెలుపవలసివచ్చిన యెడల, ప్రజలే యితరస్థలములలో యేర్పాటును చేసుకోవలెను. అందుకు దొరతనమువారు వారికి ధనమునిస్తారు. ఖాళీగనున్న భూములు వున్నయెడల యిళ్ళను వదలవలసివచ్చినవారికి దొరతనమువారు భూములను యిస్తారు. ఖాళీగనున్న భూములు లేని గ్రామాలలో భూస్వాములు తమ స్వంతభూములనే యిటువంటిప్రజల కియ్యవలసిందని దొరతనమువారు భూస్వాములను కోరుతారు. ఏలాగు పిలైతేఆలాగు వీరికి కావలసిన స్థలములను వశపరుచుకొని వీరి కిచ్చుటకు జిల్లా ఆఫీసరులకు దొరతనమువారధికారము నిచ్చారు. 1. సామానులను తీసుకొనివెళ్లుట 2. ఇళ్లను కట్టుకొనుట యీ రెండుపనుల నిమిత్తము దొరతనమువారు వీరికి రొక్కముగా ధనమునుకూడా యిస్తారు.

సైనికుల ప్రదర్శనాలు

సైనికులు మైదానములలో ప్రదర్శనములను జరుపునప్పుడు ఒక రిటిన్యూ ఆఫీసరు కూడా అక్కడివుంటాడు. తుపాకులను ఫిరంగులను కాల్చుట మొదలైన ప్రదర్శనాలవల్ల దగ్గరవున్న గ్రామాలలోని ప్రజలపాత్రలకు నష్టము కలిగినయెడల ప్రజలు దానిని యీ ఆఫీసరుకు వెంటనే తెలియజేయవలెను. ఆతడు విచారణచేసి మిక్కిలి త్వరలోనే వీరికి నష్టపరిహారమును యిప్పిస్తాడు. ఆప్రాంతములనుంచి మనుష్యులను పెంపుడు జంతువులను పంపివేయుట కయ్యేఖర్చులు, ఈ ప్రదర్శనములవల్ల పొలములలో పంటలు చెడిపోయిన యెడల కలిగే నష్టము, జీవనాధారముగావున్నపని పోవుట వలన కలిగేనష్టము, వీటి నిమిత్తము కూడా యీ ఆఫీసరు ప్రజలకు ధనము నిప్పిస్తాడు.

పడవలు

ప్రజల పడవలను అధికారులు పనులగొట్టవలసివచ్చినయెడలను, పడవలను అధికారులు వశపరుచుకొనిన యెడలను, పడవలను నడిపించగూడదని అధికారులు ఆజ్ఞాపించిన యెడలను, ఆపడవలవారికి అధికముగా ధనము నియ్యవలెనని గవర్నమెంటువారు లోకలు ఆఫీసరుల కిదివరకే వ్రాశారు.

సి. రాజగోపాలాచారిగారు

బొంబాయి, జూను 22—

శ్రీ. సి. రాజగోపాలాచారిగారు వర్ధానుండి యీవాళ బొంబాయి వచ్చారు. సర్దారు వల్లభాయిపటేలుగారితో వారు బస చేస్తున్నారు. శ్రీ. రాజగోపాలాచారిగారు బొంబాయిలో బహుశా మూడు రోజులవరకు నుందురు. (అ. ప్రె.)

రు 10,000 ల గడియారములు ఉచితము

మా "జాహర్-ఇ-హుస్న్" (రిజిస్టర్డు) ఔషధము వాడినచో వెండ్రుకలు రాలిపోయి తిరిగి అచట మొలవకుండ పోవును. అచటి చర్మము మృదువుగా నుండును. బుడ్డి ఖరీదు రు 1-15-0 లు. పోస్టేజివేరు. ఒకేసారి 3 బుడ్లు ఖరీదు రు 5/-లు.

ఈ ఔషధవ్యాప్తికి ఒక న్యూటోనిస్టువాచి, ఒక తులం పారిస్ న్యూగోల్డు ఉచితముగా నిచ్చుచున్నాము.

మరా:—ఈ మందు గుణమివ్వనిచో డబ్బువాపసు. 3 బుడ్లుకొనువారికి 3 న్యూటోనాచీలు, 3 తుల్లల పారిస్ న్యూగోల్డు ఉచితము. పోస్టేజి ఉచితము. 4 (2-94)

AMAR AYURVEDIC PHARMACY, (A. Pt. M.)
Ravi Road, KAHORE.

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో శివ చిత్రమును అద్భుత పరిశోధనయునను మా "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు పెట్టును, యీ తగ్గింపు తీసివేయకమును వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

NEW GOLD SUPPLY COMPANY,
(A. Pt. M.) Ravi Road, LAHORE 1 (2-94)

కెరిరాస్ స్పెషియట్ కట్టు వర్జినియా సిగరెట్లు మేలైన వర్జినియా పొగాకులతో నిపుణులవల్ల పరిపక్వముగ తయారు చేయబడినవి. ఇవి తృప్తికరముగాను సుఖముగాను యుండును.

CARRERAS
STRAIGHT CUT
VIRGINIA
CIGARETTES



A COOL, WELL-BALANCED SMOKE

CS—13

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.